# ప్రేరణ

మధుర స్మృతిగా మిగిలిన చల్లని సాయం సమయం 2-2-'86వ తేదీ. చాలామందిసాహితీవేత్తలతో అలరారే సమావేశం.

ఆ సభలో 'అన్నమాచార్యుల పదకవితామాధురి'పై ప్రసంగించే మహద్భాగ్యం కలిగింది. ప్రసంగానంతరం శ్రోతలలో చాలా మంది సహృదయులైన సాహితీప్రియులు ఆ ప్రసంగానికి పుస్తక రూపం కల్పించమన్నారు. భగవదనుగ్రహం ఎలావుందో? మహా మహుడైన అన్నమయ్య కవితా వైశిష్ట్యం గురించి రచించాలంటే అన్నమయ్య అనుగ్రహమే కావాలి. సహృదయులు నాలో కలిగించిన ప్రేరణకు స్నేహితులు, అభిమానుల ప్రోత్సాహం-ప్రోద్బలం సహాయపడ్డాయి. దానితో ఆ ప్రసంగాన్ని విస్తృత పరచి వ్యావహారిక భాషలో పుస్తకరూపాన్ని సంతరించాను.

సహృదయంతో పుస్తక ప్రచురణకై ఆర్థికసహాయం చేసిన తిరుమల తిరుపతి దేవస్థానము వారికి కృతజ్ఞతలు.

అన్ని రంగాలలో అండగావుంటూ, నా శ్రేయోకాంక్షిగా, ఆప్యాయంగా అన్ని బాధ్యతలతో ఈ పుస్తకాన్ని సర్వాంగశోభతో ముద్రించి ఇచ్చిన స్వాతిసంపాదక మహాశయులు శ్రీ వేమూరి బలరామ్‌గారికి ఈ పుస్తక ప్రచురణ శుభసందర్భంగా కృతజ్ఞతా పూర్వక వినమిత నమస్సులు.

నా భావావేశానికి అర్ధవంతమైన అక్షరాకృతి కల్పించడంలో నాకు గురువుగా, నాలో ఆధ్యాత్మిక చేతననీ, పారమార్థిక చింతననీ ప్రసాదించిన మా నాన్నగారు బ్రహ్మశ్రీ రామమూర్తి శర్మ గారికి సభక్తిక ప్రణామాలు.

నా కవితకీ, భావుకతకీ స్ఫూర్తినిచ్చిన సమగ్ర సౌందర్య రసాధిదేవత, నా జీవిత, కావ్యనాయిక 'సౌగంధిక' స్ఫూర్తి అన్ని రచనలకూ లాగే ఈ రచనకూ వుంది.

ఈ గ్రంథాన్ని వ్రాయుమని పదేపదే నన్ను కర్తవ్యోన్ముఖుణ్ణి చేసి, తిరుమల తిరుపతి దేవస్థానంవారికి పంపమని ప్రేరేపించిన సంగీత విద్వాంసులు కీ॥ శే॥ బేతా సూర్యనారాయణగారు, ఈ సమయంలో మరిలేకపోవడం విచారకరం. ఈ వార్త ఆయన అమరాత్మని అవహించి, ఆనందాన్ని అందించాలని ఆశిస్తున్నాను.

ఏమైనా ఈ పుస్తకనిర్మాణం వేంకటరమణుని అనుగ్రహం-అన్నమయ్య ఆశీర్వచనం-శంకరకృప.

—సామవేదం షణ్ముఖశర్మ

ప్రసంగస్థానం : 'చైతన్య' ఆంధ్రసాహితీ సంస్కృతి సమితి (పర్లాకిమిడి) ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణమండపం.
తేదీ : 2-2-'86